# యు.ఎస్.కాంగ్రెస్ కు డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా శ్రీ రాజా కృష్ణమూర్తి



డలాస్ ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీ వారు యు ఎస్ కాంగ్రెస్ కు డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ రాజా కృష్ణమూర్తి కి, ఆగస్ట్ 3 న నిర్వహించిన 'ఫండ్ రైజింగ్ ఫంక్షన్ లో, ఘన స్వాగతం పలికారు. శ్రీ తోటకూర ప్రసాద్ స్వాగతోపన్యాసంలో మాట్లాడుతూ, 42 ఏళ్ల శ్రీ కృష్ణమూర్తి, రాబోయే నవంబర్ 8 న జరిగే సాధారణ ఎన్నికల్లో, యు ఎస్ కాంగ్రెస్ మెంబర్ గా ఎన్నికవటానికి రంగం సిద్ధమయ్యింది అని చెప్పారు. ప్రెసిడెంట్ ఒబామా పాటు వంద మంది పార్టీ లీడర్ల సమర్థన లభించిన ఘనత శ్రీ కృష్ణమూర్తిది అని అన్నారు. ఆయన ఎన్నిక అయితే, భారతీయ సంతతి కి చెందిన దిలీప్ సింగ్ సౌంద్, బాబీ జిందాల్, డా. అమీ బేరా తో పాటుగా నాల్గవ వ్యక్తిగా ఘనతకెక్కుతారు. శ్రీ ఎం వి ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ 3 నెలల వయసులోనే అమెరికాకు వలస వెళ్ళిన శ్రీ కృష్ణమూర్తి ప్రిన్స్ టన్, హార్వర్డ్ లలో విద్యాభ్యాసం చేశారని, విద్యకు ప్రాముఖ్యత ఇస్తారని న మ్మకం ఉందని అన్నారు. శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, 30 లక్షల భారతీయసంతతికి చెందినవారు నివసిస్తున్న అమెరికాలో, కేవలం ఒక్క కాంగ్రెస్ మెంబరే ఉన్నారని, తను ఎన్నిక అయితే, ఈ సంఖ్య బాగా పెరగటానికి కృషి చేస్తానని అన్నారు. అమెరికాలో అన్ని రంగాలలోనూ రాణిస్తున్న భారతీయులు, రాజకీయాలపై ఆసక్తి చూపట్లేదని, ఈ ధోరణి మారాలని అన్నారు. 'ఫండ్ రైజింగ్ ' కు సహకరించిన డలాస్ భారతీయ కమ్యూనిటీకి ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు.